గంజాయి తాగి జీవితాలను నాశనం చేసుకోవద్దు

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, జూలై 4: యువత గంజాయి సేవించి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్పీ కిరణ్ఖరే అన్నారు. గురువారం భూపాలపల్లి సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో గంజాయి సేవిస్తూ పట్టుబడిన వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించగా ఎస్పీ హాజరయ్యారు. మత్తు పదార్థాలు సేవిస్తూ పట్టుబడిన వారికి ఆయన కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ గంజాయి నియంత్రణకు జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిరహిస్తున్నామన్నారు. నియంత్రణకు జిల్లా టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాకు సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్, గడ్చిరోలి, చంద్రాపూర్, బీజాపూర్ నుంచి గంజాయి రవాణా అయ్యే అవకాశం ఉందని, జిల్లా టాస్క్ ఫోర్స్ టీంలు రవాణాదారులకు చెక్ పెడతాయన్నారు. పదే పదే నేరాలకు పాల్పడుతూ, గంజాయి రవాణా చేస్తూ పట్టుబడితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.భూపాలపల్లి డీఎస్పీ సంపత్రావు, సీఐలు డీ నరేశ్కుమార్, డీ మల్లేశ్, ఎస్సైలు సుధాకర్, సాంబమూర్తి, రవికుమార్, అశోక్, ప్రసాద్ పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి కృషి చేయాలి

ములుగు అదనపు కలెక్టర్ శ్రీజ

అవగాహన ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ శ్రీజ

కన్నాయిగూడెం, జూలై 4 : మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అధికారులు కృషి చేయాలని అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. గురువారం మండలంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన ఆస్పిరెషనల్ బ్లాక్లో భాగంగా సంపూర్ణ అభియాన్ కార్యక్రమాన్ని నీతి ఆయోగ్ ప్రొఫెషనల్ అధికారి గాయత్రితో కలిసి అదనపు కలెక్టర్ ప్రారంభించారు. విద్య, ఉపాధి, వైద్యం, పౌష్టికాహారం, వ్యవసాయం, సామాజిక సంక్షేమం అనే అంశాలను తీసుకొని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కార్యక్రమం మూడు నెలలపాటు కొనసాగుతుందన్నారు. ముందుగా ఈ కార్యక్రమంపై మండలంలో అవగాహన ర్యాలీని అదనపు కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మూడు నెలలు జూలై నుంచి సెప్టెంబర్ 30 వరకు ప్రణాళికతో సంపూర్ణత అభియాన్ కార్యక్రమాన్ని 100 శాతం అమలు చేయాలన్నారు. ప్రతి గర్భిణి తప్పనిసరిగా త్రైమాశికంలో దగ్గర్లో ఉన్న ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీలో నమోదు చేసుకోవాలన్నారు. డీఏవో మాట్లాడుతూ రైతులు వ్యవసాయ భూముల్లో నేల పరీక్షలు చేయించుకోవాలన్నారు. నీతి అయోగ్ సాల్వ్ హెల్త్ కార్డులు ఇస్తామని, వాటితో అధిక ఉపయోగాలు ఉన్నాయన్నారు. వైద్యం, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం, వ్యవసాయం, మహిళాశక్తి స్టాళ్లను ప్రారంభించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో సంపూర్ణ అభియాన్పై వ్యాస రచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అదనపు కలెక్టర్ బహుమతులను అందించారు. కార్యక్రమంలో డీఆర్డీవో శ్రీనివాస్కుమార్, డీఎంఎచ్వో అప్పయ్య, డీడబ్ల్యూవో స్వర్ణలత లెనిన, మండల ప్రత్యేక అధికారి వెంకట నారాయణ, ఎంపీడీవో వనిత, పీఎచ్సీ డాక్టర్ అభినవ్, సీడీపీవో హేమలత, ఎంపీవో రామకృష్ణ పాల్గొన్నారు.

నాలుగురోజులు విద్యుత్ సరఫరా బంద్

కన్నాయిగూడెం, జూలై 4 : మండలానికి వచ్చే 33 కేవీ విద్యుత్ లైన్ మరమ్మతు పనులు చేపడుతుండటంతో నాలుగు రోజుల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ నాగేశ్వరరావు, ఏఈ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 10 నుంచి సాయంత్రం వరకు మండల వ్యాప్తంగా విద్యుత్ నిలిపివేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఏటూరు, కన్నాయిగూడెం, తుపాకులగూడెం సమ్మక్క బరాజ్ వద్ద ఉన్న సబ్స్టేషన్లకు సరఫరా బంద్ అవుతుంది. ఇప్పటికే 15 రోజుల నుంచి విద్యుత్ లైన్ మరమ్మతులు జరుగుతున్నాయి. మండలానికి వచ్చే ఒక్క 33 కేవీ లైన్ తప్పితే మరో మార్గం లేకపోవడంతో ప్రజలు కష్టాలు పడాల్సి వస్తోంది.

బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలి

ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్కుమార్

మాట్లాడుతున్న రాజ్కుమార్

భూపాలపల్లి రూరల్, జూలై 4 : బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకే కేటాయించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవన్లో ఆయన మాట్లాడారు. బొగ్గు బ్లాకుల వేలంపై పార్టీలు ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్నారని, కాంగ్రెస్ గతంలోనే ప్రైవేటీకరణ చేసిందన్నారు. ఆ తర్వాత 2015లో ఎంఎండీఆర్డీ యాక్ట్ తెచ్చి బీజేపీ స్వీడ్గా ప్రైవేటీకరణ చేయడానికి దేశవ్యాప్తంగా ఉన్న 60 బొగ్గు బ్లాక్ల వేలానికి టెండర్లు పిలిచినట్లు తెలిపారు. బరితెగించిన బీజేపీ ఇప్పటికే 10 సార్లు 3 బ్లాకులను వేలం వేసిందన్నారు. దీనిని నిరసిస్తూ అప్పట్లో కార్మిక సంఘాలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. బొగ్గు బ్లాకులను వేలం వేయడం ఆపకుంటే 2030 తర్వాత సింగరేణిని మూసివేసే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం సింగరేణి గనులను సింగరేణి సంస్థకే కేటాయించే విధంగా చూడాలని కోరారు. సింగరేణి వేలం పాటను వేయడాన్ని నిరసిస్తూ ఈ నెల 5 నుంచి 15 వరకు దశల వారీగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ రాంచందర్, చంద్రమౌళి, సప్ప కృష్ణమూర్తి, తిరుపతి, హైమద్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOST DOCUMENT

★I, MOTHUKURI MAHENDER, S/O. LATE. M.LAXMAN RAO, R/o. H.No. 2-8-638/1/1, Bhavani Nagar, NGO's Colony, Hanumakonda Dist., Lost my **Original document bearing No. 12766/2007, Dt. 25-07-2007,** while copying in xerox at Subedari, Hanmakonda, and not traced out till today. If anybody found please cont. above address.

NTW-00

WANTED

★**హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్** నందు వృద్ధులను, పేషంట్స్ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.

NT-325758

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

వీధి కుక్కల దాడిలో బాలుడికి గాయాలు

మంగపేట, జూలై4 : మండలంలోని కమలాపురానికి చెందిన కోరె లోకేశ్పై గురువారం సాయంత్రం వీధి కుక్కలు దాడి చేశాయి. వీధిలో నుంచి నడిచి వస్తున్న క్రమంలో బాలుడిపై ఒక్కసారిగా కుక్కలు దాడి చేయడంతో నడుము, మోకాలి వద్ద తీవ్ర గాయాలయ్యాయి. ఓ వైపు గ్రామంలో కోతుల బెడదతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతుంటే ఇటీవల వీధి కుక్కల సంఖ్య పెరుగడంతో బయట తిరగాలంటే భయమేస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండల వాసుల దాతృత్వం

మహదేవపూర్, జూలై 4: మండలకేంద్రానికి చెందిన ఎన్ఆరై వెన్నపురెడ్డి విజయ్రెడ్డి దాతృత్వాన్ని చాటుకున్నారు. స్థానిక ఎస్సీ కాలనీ పాఠశాలకు తమవంతు సాయంగా దూరదర్శని అందజేశారు. అలాగే ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మడ్క మధు విద్యార్థులకు ఏక రూప దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా దాత తల్లిదండ్రులు వెన్న పురెడ్డి సరోజన-రమేశ్రెడ్డిని, ఉపాధ్యాయుడు మధును ఉపాధ్యాలు అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు రత్న, తిరుపతిరెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం బండం రాజిరెడ్డి, ఉపాధ్యాయులు పసుల శంకర్, సునీత, నరేశ్, సుల్తానా, మల్లేశం పాల్గొన్నారు.

పదవి లేకున్నా ప్రజాసేవలో ముందుండాలి

- **ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు**
- **భూపాలపల్లి జడ్పీ చైర్పర్సన్, జడ్పీటీసీలకు ఆత్మీయవీడ్కోలు**



జడ్పీ చైర్పర్సన్ శ్రీహర్షిణీరాకేశ్ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

కృష్ణకాలనీ, జూలై 4 : పదవి ఉన్నా, లేకున్నా రాజకీయ నాయకులు ప్రజలకు సేవ చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. జడ్పీల పదవీ కాలం ముగియడంతో గురువారం జయశంకర్ భూపాలపల్లి జడ్పీ చైర్పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేశ్, వైస్ చైర్పర్సన్ కళ్లెపు శోభా రఘుపతిరావుతో జడ్పీటీసీలు, ఎంపీపీలు, జడ్పీ కో ఆప్షన్ సభ్యులకు సీఈవో విజయలక్ష్మి అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎస్ఆర్, కలెక్టర్ రాహుల్శర్మ ముఖ్య అతిథిగా హాజరై వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓటేసి గెలిపించిన ప్రజలకు జవాబుదారితనంతో చేసిన అభివృద్ధి, సేవలను ఎల్లకాలం గుర్తుంచుకుంటారన్నారు. ప్రజల మన్ననలు పొందిన వారు రానున్న రోజుల్లో గొప్ప స్థానాల్లో ఉంటారన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమన్నారు. జడ్పీ చైర్పర్సన్ శ్రీహర్షిణి, వైస్ చైర్పర్సన్ శోభ మాట్లాడుతూ ఐదేళ్లుగా సమస్యలపై జిల్లా పరిషత్ సమావేశాలు నిర్వహించి అనేక తీర్మానాలు చేసినట్లు చెప్పారు. జిల్లా అభివృద్ధికి నిరంతరం శ్రమించిన, సహకరించిన జడ్పీటీసీలు, ఎంపీపీలు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే జడ్పీ కో ఆప్ష మెంబర్లు మహ్మద్ యాకూబ్, మహ్మద్ అబ్దుల్ రహీంను జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మైనార్టీలు ఘనంగా సన్మానించారు. జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం నాయకులు అబ్దుల్ కరీం, ఎస్కే సాధిక్పాషా, ఎండీ రుక్రుద్దీన్, ఎండీ రఫీ, ఎండీ అష్రఫ్అలీ, ఎండీ ఇమ్రాన్, ఎండీ హమ్జద్, సుల్తాన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

కలెక్టర్ టీఎస్ దివాకర

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ టీఎస్ దివాకర

ములుగురూరల్, జూలై 4 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులందరూ దారిద్ర రేఖకు దిగువనున్న వారే ఉంటారని ఓపికతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. బుధవారం ఆయన మండలంలోని జగ్గన్నపేట పంచాయతీ పరిధిలోని సారంగపల్లి మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తర గతి గదులను, ఆవరణను పరిశీలించి ఉపాధ్యాయ సిబ్బందికి సూచన లించారు. పాఠశాల ఆవరణను ప్రతి రోజూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులతో పాటు పాఠశాలను ఆహ్లాదకరంగా తీర్చి దిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సర్వన్కుమార్, తహసీల్దార్ విజయ్భాస్కర్, ఆర్ఐ విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులకు ఆశ్రయం కల్పించొద్దు : ఎస్పీ

ములుగు, జూలై 4, (నమస్తేతెలంగాణ) : ఆదివాసీ గూడాలతో పాటు గొత్తికోయగూడాల్లో మావోయిస్టులకు ప్రజలు ఆశ్రయం కల్పించొద్దని జిల్లా ఎస్పీ శబరీష్ సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ పోలీస్ యంత్రాంగంతో గొత్తికోయ గూడాల్లో అవగాహన కల్పించేలా తన తో పాటు జిల్లాలోని పోలీసులంతా కృషి చేస్తున్నారన్నారు. ఆదివాసీ ప్రజలు దట్టమైన అడవుల్లో నివసిస్తున్నందున వారికి కావాల్సిన మౌలిక వసతులను కల్పించేలా పోలీస్ యంత్రాంగం దృష్టి సారించిందన్నారు. వెంకటాపూర్, పస్రా, ఏటూరునాగారం, పేరూరు, వాజేడు, వెంకటాపురం (నూగూరు) పీఎస్ల పరిధిలోని గూడాల్లో పోలీస్ అధికారులు పర్యటించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజలంతా అసాంఘిక శక్తులకు ఆశ్రయం కల్పించొద్దని, కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే వారి సమాచారాన్ని సమీప పోలీస్ స్టేషన్లో అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడంతో పాటు అందించిన వారికి నగదు బహుమతిని అందిస్తామని ఎస్పీ వెల్లడించారు.

కొత్త చట్టాలపై అవగాహన

వెంకటాపూర్, జూలై 4: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఎస్సై జక్కుల సతీశ్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రజలకు కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు. వాహనాదారులు కచ్చితంగా వాహన పత్రాలు వెంట తెచ్చుకోవాలన్నారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ వాడాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు తోడ్పాటు అందించాలని ఎస్సై కోరారు. అలాగే పలు గ్రామాల్లో వాహన తనిఖీలు చేపట్టారు. పత్రాలు లేనివారికి జరిమానాలు విధించారు. అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించి సొంత పూచీకత్తుపై విడిచిపెట్టారు.

దొడ్డి కొమురయ్య ఆశయాలు స్ఫూర్తిదాయకం

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ రాహుల్శర్మ

భూపాలపల్లి రూరల్/ కృష్ణకాని, జూలై 4: తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కలెక్టర్ రాహుల్శర్మ అన్నారు. గురువారం జిల్లా బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో కొమురయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించగా కలెక్టర్ హాజరై ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం మాట వినపడగానే మొట్ట మొదట గుర్తుకొచ్చే వ్యక్తి దొడ్డి కొమురయ్యనేనని తెలిపారు. దొరల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీరుడని, వరంగల్ జిల్లాలో సాధారణ గొర్రె కాపరుల కుటుంబంలో జన్మించిన కొమురయ్య తెలంగాణ మహోన్నత ఉద్యమానికి ఆధ్యుడయ్యాడన్నారు. జిల్లా బీసీ సంక్షేమ అధికారి శైలజ, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు. అలాగే సీపీఎం పార్టీ కార్యాలయంలో జిల్లా నాయకుడు వెలిశెట్టి రాజయ్య ఆధ్వర్యంలో కొమురయ్య చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్, నరేశ్, విజయలక్ష్మి, జ్ఞానేశ్వరి, మల్లేశ్వరి, శంకర్, శంకరమూర్తి, సమ్మయ్య, వసంత, లక్ష్మి పాల్గొన్నారు.

పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

ములుగురూరల్: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఉద్యమకారుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని జిల్లా అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్జీ అన్నారు. జిల్లా సంక్షేమ భవనంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొమురయ్య వర్ధంతి నిర్వహించారు. మహేందర్జీ ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెనుబడిన తరగతుల అభివృద్ధి అధికారి రవీందర్రెడ్డి, కలెక్టరేట్ అడ్మిని స్ట్రేట్ ఆఫీసర్ రాజ్కుమార్, కేవైసీఎస్ అధ్యక్షుడు మేకల మహేందర్, జిల్లా సాధన సమితి అధ్యక్షుడు భిక్షపతిగౌడ్, సంక్షేమ, వెల్ఫేర్ శాఖ ఉద్యోగులు, సిబ్బంది సరిత, మానస, రేణుక, కుమారస్వామి, ప్రతాప్, గోపాలాచారి, రత్నాకర్ పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం

వెంకటాపురం (నూగూరు), జూలై 4 : మండల పరిధిలోని వీరభద్రవరం, లక్ష్మీపురం గ్రామాల్లో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి, మందులను అందజేశారు. అనంతరం గ్రామస్తులకు మలేరియా పరీక్షలు చేశారు. పరిసరాల శుభ్రత, వ్యక్తిగత శుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు.

చెల్పూర్లో వైద్య శిబిరం

గణపురం, జూలై 4 : మండలంలోని చెల్పూర్ పీహెచ్సీ వైద్యాధికారి స్వాతి ఆధ్వర్యంలో వీరయ్యపల్లి ఎస్సీ కాలనీలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 54 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఇద్దరి రక్త నమూనాలు సేకరించి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్ర చెరువులో జాయింట్ సర్వే

ఎర్ర చెరువులో జాయింట్ సర్వే చేస్తున్న అధికారులు

మహదేవపూర్, జూలై 4 : చిన్నకాళేశ్వరం ప్రాజెక్ట్లోని ఎర్ర చెరువులో గురువారం ఇరిగేషన్, రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించారు. ఎర్ర చెరువు విస్తీర్ణం 114 ఎకరాలు కాగా ఫారెస్ట్ నుండి 73 ఎకరాలు సర్వే నిర్వహించి ఇరిగేషన్ అప్పగించగా, తాజాగా లెఫ్ట్ ఫ్లాన్క్ పెంపుతో అవసరమైన సుమారు 0.42 హెక్టార్ల అదనపు భూమి కోసం ఆర్డీవో మంగీలాల్ ఆధ్వర్యంలో అధికారులు జాయింట్ సర్వే చేపట్టారు. చెరువు విస్తీర్ణం పెంపుతో మండలానికి చెందిన పలువురు రైతులు భూములు కోల్పోతున్నామని తమను న్యాయం చేయాలని ఇటీవల ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే. రైతుల సమస్యలపై 'నమస్తే తెలంగాణ'లో ఇటీవల కథనాలు ప్రచురించిన నేపథ్యంలో స్పందించిన అధికారులు చెరువు ఎగువన జాయింట్ సర్వే చేశారు. ఆ భూములు ఫారెస్ట్కు చెందినవని, గతంలోనే సర్వే చేసి ఇరిగేషన్ శాఖకు అప్పగించినట్లు చెప్పారు. రైతులు భూములకు సంబంధించిన సర్వే నంబర్లు ఎర్ర చెరువు పరిధిలో లేవని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ యాదగిరి, ఎఫ్డీవో వజ్రారెడ్డి, తహసీల్దార్ ప్రహ్లాద్రాథోడ్, ఎఫ్ఆర్వో కమళ, డీటీ కృష్ణ, ఏఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏకో పార్క్ పనుల పరిశీలన

ములుగురూరల్, జూలై 4: మండలంలోని ఇంచర్ల శివారులోని ఎర్రి గట్టమ్మ వద్ద 63 హెక్టార్ల విస్తీర్ణంలో జరుగుతున్న గట్టమ్మ ఏకో పార్క్ పనులను కలెక్టర్ టీఎస్ దివాకర గురువారం డీఎఫ్వో రాహుల్ కిషన్ జాదవ్తో కలిసి పరిశీలించారు. పనుల వివరాలను, వన మహోత్సవ కార్యక్రమంలో పార్క్లో ఒకే రోజు 10వేల మొక్కలను నాటే కార్యక్రమ వివరాలను, ప్లాంటేషన్ తదితర అంశాలను డీఎఫ్వో కలెక్టర్కు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ పనులను వేగంగా చేసి ప్రజాదరణ పొందేలా సుందరికరించాలన్నారు. కలెక్టర్, డీఎఫ్వోల వెంట ఎఫ్ఆర్వో డోలి శంకర్, తహసీల్దార్ విజయ్భాస్కర్, పస్రా రేంజ్ అధికారిణి మాధవి శీతల్, ఆర్ఐలు యుగేంధర్, విజేందర్ ఉన్నారు.

ఇంటింటా ఇన్నోవేటర్కు దరఖాస్తులు

భూపాలపల్లి రూరల్, జూలై 4: నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టే ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కార్యక్రమానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ రాహుల్శర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం తయారు చేసిన నూతన ఆవిష్కరణలను తెలంగాణ ఇన్నోవేషన్ సెల్కు పూర్తి వివరాలతో పంపవచ్చన్నారు. ఏదైనా సమస్యకు ఆవిష్కరణ ద్వారా పరిష్కారం కనుగొంటే పూర్తి వివరాలు 100 పదాల్లో రాసి పంపాలని సూచించారు. వివరాలు టీజీఐసీ వాట్సాప్ నంబర్ 9100678543కు ఆగస్టు 3లోగా పంపాలన్నారు.

నీట్ పేపర్ లీక్పై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి

- **ఎన్డీఏను పూర్తిగా రద్దు చేయాలి**
- **విద్యార్థి సంఘాల నాయకులు**
- **విద్యాసంస్థ బంద్ ప్రశాంతం**

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

కృష్ణకాలనీ/మహదేవపూర్(మల్హర్,కాటారం,పలిమెల)/టేకుమట్ల, జూలై 4 : నీట్పేపర్ లీకేజీపై వెంటనే సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపి, నష్టపోయినా విద్యార్థులకు న్యాయం చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సొత్కు ప్రవీణ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు రేణుకుంట్ల ప్రవీణ్, ఎస్ఎస్యూఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్కు పిలుపునివ్వగా గురువారం జిల్లాలో బంద్ ప్రశాంతంగా కొనసాగింది. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష పేపర్ లీకు చేసి, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్టీఏ మూలంగానే 24 లక్షల మంది విద్యార్థులు జీవితాలు నాశనమయ్యాయని, వెంటనే ఎన్టీఏను రద్దు చేసి, నీట్ పేపర్ లేకేజీపై జ్యుడిషియల్ విచారణ జరిపి భాద్యులను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలన్నారు. దిష్టిబొమ్మ దహనం అనంతరం విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేసి భూపాలపల్లి పోలీస్ స్టేషన్కు తరలించారు. నేరేళ్ల జోసఫ్, మట్టెవాడ సురేశ్కుమార్, ప్రశాంత్, రాజేశ్, ప్రేమ్, దిలీప్, రాజు, సురేశ్, టేకుమట్ల మండల నాయకులు రత్న రమాకాంత్, నిమ్మల పవన్, పవన్, వరుణ్, రాజ్కుమార్ పాల్గొన్నారు.

'కేంద్ర విద్యాశాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలి'

మంగపేట / ములుగురూరల్ : కేంద్ర విద్యాశాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద విద్యార్థి సంఘం నాయకులు గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరిసాగర్ మాట్లాడుతూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అలసత్వంతోనే దేశ వ్యాప్తంగా పేపర్ లీకేజీలు జరుగుతున్నాయన్నారు. అంతకు ముందుగా జిల్లా కేంద్రంలోని అన్ని విద్యా సంస్థలను బంద్ చేయించారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజ్కుమార్, వేణు, ఎస్ఎఫ్ఐ నాయకులు లక్ష్మణ్, ముషారఫ్, అశోక్, డీవైఎఫ్ఐ నాయకులు సర్దార్మహ్మస్సేమ్, గణేశ్రాజు, ఎస్ఎఫ్ఐ మంగపేటలో మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యుగేందర్, సిద్దు , మండల నాయకులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి

ఏటూరునాగారం, జూలై 4 : ఏటూరునాగారంను రెవెన్యూ డివిజన్గా ఏర్పాటు చేయక పోతే ఆగస్టు 13న మంత్రి ఇంటి ముందు నిరాహార దీక్షకు దిగుతామని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాడి రామరాజు నేత అన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాజశేఖర్ ఆధ్వర్యంలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్, బస్ డిపో ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మంత్రి పర్యటనలకే పరిమితమయ్యారని విమర్శించారు. సమావేశంలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు గండపల్లి సత్యం, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు వావిలాల జనార్దన్, సత్యం, ప్రణయ్, సంపత్, రాకేశ్, రమేశ్, రంజిత్, అజిత్, రజిని , సతీశ్, రాకేశ్, నాయకులు పాల్గొన్నార